ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	పబ్లిక్ ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

C.T.L (కామన్‌వెల్త్ ట్రస్టు లిమిటెడ్) కాలికట్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన బనియన్లకు
ఆంధ్రదేశపు ఏకైక జనరల్ స్టోర్సు లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2.

సంపుటి 4 :: సంచిక 339 | విజయవాడ, జూన్ 12, 1964 శుక్రవారం | 6 పేజీలు :: 8 నయాపైసలు

విజయవాడ పట్టణంలో భయోత్పాత వాతావరణం

ఏ క్షణాన ఎక్కడ చిచ్చు రగులుకొంటుందో నవే గుండెదడతో పౌరుల కలవరపాటు

పోలీసులచే 12 మంది అరెస్టు: దోషులపై కఠినచర్యలు

గైకొనాలని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 11—

విజయవాడలో ఘోరమైన అగ్నిప్రమాదం జరిగి 24 గంటలు దాటినప్పటికి పట్టణంలో పలు ప్రాంతాలలో జలు ఏ క్షణాన ఏం దారుణం జరుగుతుందో అనే భయోత్పాతంతో కలతజెందుతూనే వున్నారు. కొన్ని ప్రాంతాలలో పాకలు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు, మరి కొన్ని ప్రదేశాలలో స్వచ్ఛందంగా కాపలాలు కాస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్నట అగ్నిప్రమాదం గురించి ప్రస్తావించి, పదంతులే నిజమయి అంతకంటె సత్వం మరొకటి వుండబోదని, ప్రభుత్వంతీవ్ర చర్యలు కొని దోషులను నిర్దాక్షిణ్యంగా శిక్షించాలనిన్నారు.

విజయవాడ పట్టణం నిన నిదుర పోయిన ప్రజలు తమ సామానులను బయటపెట్టి [illegible] లోనే కాలం గడిపారు.

అతిశయోక్తి కాదు బాబాజీపేట, సీతన్నపేట, బాడవ, అజిగర్ కాలనీ అగ్నిమాపకదళం కేంద్రానికి కి సీతారాంపురం, కస్తూరిబాయిలలో ప్రాంతం, ఇంచిపేట మున్నగు ప్రాంతాలనుంచి అగ్ని ప్రమాదం సంభవించిన్నచ్చుదంగా కాపలాఏర్పాటేసుకొన్నారు. వెడితే భీతిజెందు తున్నారు. [illegible] పట్టణమంతా పోలీసు వారు [illegible] చేసి కూడా చేశారు. [illegible] వారిని విపరీతంగా ప్రచారం. చాలమంది తమతమ పనులన్నీ [illegible] ఇళ్ళ వద్దనే వుండిపోయారు. అజిత్‌నగర్ కాలనీలో నేతంతా గస్తీ ఏర్పాటు చేశారు.

సురక్షిత ప్రాంతాలకు వెళ్ళి వసువులేటి నివారించ డానికి [illegible] రాత్రి కొన్ని లేదని ఆ వార్తలు [illegible] ప్రకాశరావు, వందలమం, వీధులస్కీరరావు పేటలో నేడు

మున్నెన్నడూ కానరాని భయోత్పాతం నేడు విజయవాడలో సర్వత్రా వ్యాపించి వుంది.

ప్రస్తుత పరిస్థితిపై స్థానిక శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు గారు వ్యాఖ్యానిస్తు, ప్రజలలో నేడున్న వాతావరణాన్ని తొలగించ వలసిన అవసరం ఎంతైనా వున్నదని, అన్నారు. నిన్న జరిగిన దారుణ అగ్ని ప్రమాదంపై న్యాయ విచారణ జరిపించాలని ఆయన సూచించారు. అగ్ని ప్రమాదం కారణం విషయమై కమ్యూనిస్టు పార్టీలో ఇరు పక్షాలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొనడం జరుగుతోందని ఈ స్థితిలో న్యాయ విచారణ జరిపించడం అవసరమని ఆయన అన్నారు. దీని వల్ల ప్రజలలో విశ్వాసం ఏర్పడగలదని కూడా అయన అభిప్రాయం వెల్లడించారు.

అగ్ని బాధితులకు ఉదారంగా సహాయం చేయాలని అభ్యర్థించారు.

సహాయ కార్యక్రమాలు

ఆంధ్ర పిలిం ఛాంబర్ వారు అగ్ని బాధితులకు భోజన పొట్లాలను సరఫరా చేశారు. నేటి రాత్రి నగర కాంగ్రెసువారు భోజన సదుపాయాలను చేశారు. నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు నేడు కృష్ణలంక వెళ్ళి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విజయవాడ రైస్, ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ వారు కృష్ణలంక అగ్నిబాధితుల

(మిగతా 4 వ పేజీలో)

కృష్ణలంక అగ్నిబాధితులకు తక్షణ సహాయం

విజయవాడ పట్టణ జనసంఘం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 11—నిన్న ఇక్కడ కృష్ణలంకలో జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదానికి గురయి నిరాశ్రయులైన వేలాది ప్రజలకు పట్టణ జనసంఘ కార్యవర్గం తమ సానుభూతి తెలిపింది.

శ్రీ భరతలక్ష్మి అధ్యక్షతను జరిగిన ఈ సమావేశంలో అగ్నిప్రమాదానికి కారకులయిన వంటి విద్రోహులపై తగు చర్యలు తీసుకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అగ్నిబాధితులకు సహాయం చేయవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

[illegible] అధ్యక్షత [illegible] నివాసతం [illegible] సమితియ నివాసగృహం కార్యవర్గం శ్రీ జి. పరత్నం అధ్యక్షతను సమావేశమై పేదిక కూడా లేని అగ్నిబాధితులకు [illegible] సహాయం చేయాలని అభ్యర్థించారు. మితవాద మ్యూనిస్టుపార్టీలో అతివాద [illegible] తీవ్ర ఘర్షణవల్ల నిమ్న మధ్య వచ్చిన ప్రమాదం జరిగినట్టు [illegible] కొంటున్నారని. ఇందుకు కారకులయిన దుండగులపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారుల ఖండనం

నిన్న ఇక్కడ జరిగిన అగ్ని ప్రమాదం కేవలం ప్రమాదవశాత్తు జరిగినదేగాని అగ్నిక సహాయం ఇచ్చినట్టు కూడా పనికాదని తన కలెక్టర్ తెలియజేశారు. ఇప్పుడు పోలీస్ లని ఎవరో చేసిన వల్ల వెల్లడయినదని అధికారులు దోషస్తు కూడా నిమ్నద్దిగా వున్నది. ప్రాణ నష్టం జరిగిన సమాచారం మేము తెలియలేదు.

ఈ అగ్ని ప్రమాదం [illegible] పోలీస్ సూపరింటెండెంట్ వద్ద నుంచి కూడా ఈ విషాద సంఘటనకు సంబంధించిన సమాచారం ప్రభుత్వానికి అందింది.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన వెనుక కమ్యూనిస్టుల చర్య వున్నట్టు ఒక అరోపణ జరుగుతున్నట్టు చెప్పారు. అయితే, దానికి తగిన ఆధారం ఏమీ లేదన్నారు. అగ్నిప్రమాదం కారణాలను స్థానిక పోలీసులు పరిశీలిస్తున్నారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

శ్రీనగర్‌లో ఆంధ్ర వర్తకుని హత్య

పోలీసులచే స్థానిక హోటల్ పనివాని అరెస్టు

శ్రీనగర్, జూన్ 11—ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ రామమోహన్ అనే ఒక వర్తకుని హత్య చేసిన సందర్భంలో స్థానిక హోటల్‌లో బేరర్‌గా వున్న విజరీ మహమ్మద్ అనే వ్యక్తిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

కిందట సోమవారం నాడు శ్రీ రామమోహన్ ఇదాన్ని కనుగొన్నారు.

నిందితుని నుంచి దాదాపు 400 రూపాయల సొమ్మును స్వాధీనం చేసికొన్నట్టు కూడా పోలీసులు తెలియజేశారు.

ఈ హత్యకు డబ్బును దోచుకొనడమే కారణమని పోలీసులు చెబుతున్నారు.

కేరళ రెవిన్యూ మంత్రి శ్రీ టి. ఏ. మజీద్ నిన్న పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ఆమోదించిన ఫలితంగా భూమి శిస్తును వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు లభించగలవని చెప్పినట్టు తిరువేంద్రం వార్త,

వారణాసివద్ద నెహ్రూ అస్థినిమజ్జనం

వారణాసి, జూన్ 11—స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అస్థికలను నేటి ఉదయం ఇక్కడ హరిశ్చంద్రఘాట్ వద్ద వేదమంత్రోచ్చరణ జరుగుతుండగా పవిత్ర గంగానదీ జలాలలో నిమజ్జనం చేశారు.

లక్నోనుంచి తీసికొని వచ్చిన ఈ అస్థికలను ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి ఉదయం 10.15 గంటలకు గంగానదీ జలాలలో నిమజ్జనం చేశారు.

బియాస్ నదిలో నిమజ్జనం

జవహర్‌లాల్ నెహ్రూ అస్థికలను మొన్న మండీ వద్ద వేలాది ప్రజలు శ్రద్ధాంజలి ఘటిస్తుండగా బియాస్ నదిలో నిమజ్జనం చేశారు. ఈ అస్థికల కలశాన్ని ఢిల్లీ నుంచి హిమాచల్ ప్రదేశ్ రెవిన్యూ మంత్రి తీసుకొని [illegible]



జాప్యాల తగ్గింపు

స్వామినాథన్ కమిటీ సూచనలకు సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 11—

స్వామినాథన్ కమిటీవారు తమ తుది నివేదికలో చేసిన సిఫారసులను ఇండియా ప్రభుత్వం ఆమోదించింది.

దిగుమతులలో పొదుపు చేయడానికి లేదా ఎగుమతులు హెచ్చించడానికి తోడ్పడిన పరిశ్రమలకు కీలక పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక విధానాన్ని వర్తింపజేయాలనేది ఈ కమిటీ ముఖ్యమైన సిఫారసులలో ఒకటి.

ఈ కమిటీ వారు కొన్ని నెలల క్రితమే తమ తాత్కాలిక నివేదికను సమర్పించారు. దానిని ప్రభుత్వం ఆమోదించింది.

భారతీయ పారిశ్రామికవేత్తలు విదేశ సహకారాన్ని పొందే నిమిత్తం ప్రయత్నాలు జరపడానికి వీలుగా "కీలక" పరిశ్రమల విషయంలో "లెటర్ ఆఫ్ ఇంటెంట్"ను జారీ చేయాలని ఈ కమిటీ సూచించింది.

"కీలక" పరిశ్రమల జాబితాలో చేర్చిన వాటికి విదేశ మారక ద్రవ్యాన్ని సమకూర్చడంలో, పెట్టుబడి సేకరణకు అనుమతి నివ్వడం వంటి ఇతర సౌకర్యాలను కల్పించడంలో ప్రత్యేక ప్రాధాన్య మివ్వాలని కమిటీ సిఫారసు చేసింది.

తుది నివేదికను, ప్రభుత్వ నిర్ణయాలను దిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

దేశంలో పరిశ్రమలను నెలకొల్పడంలో జరుగుతున్న జాప్యాలను తగ్గించడానికి తీసికొనదగు చర్యలను సూచించే నిమిత్తం స్వామినాథన్ కమిటీని కిందటి సెప్టెంబర్‌లో నియమించారు.

కీలక పరిశ్రమలు మినహాగా ఇతర పరిశ్రమల విషయంలో అవరణకు సంబంధించిన పెక్కు కారణాల దృష్ట్యా కీలక పరిశ్రమలకు ఉద్దేశించిన ప్రత్యేక విధానాలను వర్తింపజేయడం సాధ్యంకాదన్న అభిప్రాయాన్ని ఈ కమిటీ వ్యక్తపరచింది.

సైప్రస్‌లో సమితి దళాల ప్రధానాధికారిగా నియామకం

కోయంబత్తూరు, జూన్ 11—సైప్రస్‌లో సమితి సేనల ప్రధానాధికారిగా పని చేయవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన విజ్ఞప్తిని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య ఆమోదించారు.

సమితి నుంచి లాంఛనప్రాయమైన ఆదేశం కోసం తాను నిరీక్షిస్తున్నానని, కొత్త పదవిలో ఈ నెలాఖరులోగా చేరగలనని జనరల్ తిమ్మయ్య చెప్పారు.

సైప్రస్‌లో సమితి దళాల ప్రధానాధికారిగా ప్రస్తుతం జనరల్ ప్రేమ్‌సింగ్ జ్ఞాని వున్నారు. ఆయన పదవీ కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగుస్తుంది.

న్యూఢిల్లీ, జూన్ 11—వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా నిన్న రాత్రి ఇక్కడినుంచి బయలుదేరి జెనీవా వెళ్ళారు.

వాణిజ్య సమస్యలను చర్చించడానికి అన్ని రాజ్యసమితి ఆధ్వర్యాన ఏర్పాటైన సభ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ సమావేశం జూన్ 18 వ తేదీన సమాప్తమౌతుంది.

వచ్చే ఏడాదికి పత్తి ధరల నిర్ణయం

కడచిన సంవత్సరం స్థాయిలోనే పుండగలవని కేంద్రప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11—

పత్తి కళ్ళం ధర, గరిష్ఠ ధర గత ఏడాది స్థాయిలోనే ఈ ఏడాది కూడా వుండాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే వాటి నాణ్యతను పెంచగలరన్న దృష్ట్యా కొన్ని రకాల పత్తి కళ్ళం, గరిష్ఠ ధరలలో కొద్దిపాటు పెరుగుదల వుండాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దిగ్విజయ్ "ఎ" రకం పత్తి కళ్ళం, గరిష్ఠ ధరలను క్వింటాల్‌కు ఎనిమిది రూపాయలు పెంచారు. ఈ ధరల నిర్ణయ జాబితాలో ఈసారి ఎచ్-235, ఎచ్-277 రకాలను కూడా మొట్టమొదట సారిగా చేర్చారు. వీటి ధరలను గోరాణి 6, 12 రకాల ధరలతో సమానంగా నిర్ణయించారు.

"బెంగాల్ దేశి"చుట్టూ అయింది వివిధ రకాల పత్తికి క్వింటాల్ 14.10 రూపాయల దాన్నున ప్రీమియమ్ రేట్లను కూడా నిర్ణయించారు.

బెంగాల్ దేశి విషయంలో ప్రీమియమ్ రేటు క్వింటాల్ తొమ్మిది రూపాయలు వుంటుంది.

ఈ నిర్ణయాల మేరకు ఎక్స్‌టెన్షన్ కమిషనర్ ప్రత్యేకంగా ఒక ప్రకటన చేస్తారు.

షేక్ అబ్దుల్లా శ్రీనగర్ పయనం

న్యూఢిల్లీ, జూన్ 11—షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడు ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి శ్రీనగర్ వెళ్ళారు.

షేక్ అబ్దుల్లా రాజధానిలో వున్నప్పుడు ఉపరాష్ట్రపతి, ప్రధాని, కొందరు కేంద్ర మంత్రులతో సమావేశాలు జరిపారు.

సాంఘిక భద్రతా పథకాల విస్తరణ

—కాంగ్రెసు ఎం. పి. ల సభ సూచన

న్యూఢిల్లీ, జూన్ 11—

సాంఘిక భద్రతా పథకాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంట్ సభ్యుల సమావేశంలో సూచించారు.

ఉద్యోగావకాశాలను విస్తరింపజేసినప్పుడే సాంఘిక భద్రతా చర్యలు సార్థకం కాగలవన్న అభిప్రాయాన్ని కూడా ఈ సమావేశంలో వ్యక్తపరచారు.

ఈ సమావేశానికి దాదాపు 40 మంది సభ్యులు హాజరైనారు.

కొత్తగా సాంఘిక భద్రత, కుటీర పరిశ్రమల మంత్రిగా నియమితులైన డాక్టర్ రామ సుభగ్‌సింగ్ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనడానికి అవకాశం కల్పించేనిమిత్తం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సాంఘిక భద్రతా రంగంలో ప్రభుత్వం ఇంతవరకు తీసికొన్న చర్యలలో అత్యధికభాగం ఫ్యాక్టరీలకు, పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనవని తెలిపారు.

ఆ చర్యలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప జేయడం అత్యవసరమని. కాని ఈ విషయంలో తగినంత శ్రద్ధ చూపడం జరగలేదని ఆయన అన్నారు.

కనీస భద్రతను కల్పించవలసిన ప్రజలెవరో తెలుసుకొనడం అవసరమని. ఆ దృష్టితో తగు చర్యలను తీసికొనవలెనని ఆయన అన్నారు

ఇప్పటి సాధన సంపత్తి దృష్ట్యా ప్రతి వ్యక్తికీ పూర్తి భద్రతను కల్పించడం సాధ్యం కాకపోవచ్చునని ఆయన తెలిపారు.

రాయలసీమ నుంచి శాసన మండలికి ఎన్నికలు

పట్టభద్రుల నియోజకవర్గాలలో జులై 12 నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11—రాయలసీమలోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలనుంచి శాసన మండలికి జరిగే ఎన్నికల తేదీలను ఎలక్షన్ కమిషన్ నేడు ప్రకటించింది.

రాయలసీమలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలలోని ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజకవర్గాలనుంచి నలుగురు అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది.

నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 17 ఆఖరు తేదీగా నిర్ణయించారు. నామినేషన్లను 19 వ తేదీన పరిశీలిస్తారు. ఉపసంహరణలకు తుది గడువు 22వ తేదీ.

జులై 12 నుంచి 15 వ తేదీ వరకు పోలింగ్ జరుగుతుంది.

కేంద్రమంత్రివర్గానికి మురార్జీ సహకారం

ప్రధాని శ్రీ శాస్త్రికి లేఖ

న్యూఢిల్లీ, జూన్ 11—తనను మంత్రివర్గంలో చేరవలసిందిగా ప్రధాని శ్రీ శాస్త్రి పంపిన అహ్వానాన్ని ఆమోదించి నప్పటికి తాను మంత్రివర్గంతో సర్వదా సహకరించగలనని శ్రీ మురార్జీదేశాయి ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో తెలియజేసినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

జవహర్లాల్ నెహ్రూ చితాభస్మాన్ని విమానాల నుంచి వివిధ ప్రాంతాలలో పెదజల్లుతున్న సందర్భంలో నేడు ప్రత్యేకంగా విడుదల చేస్తున్న 15 నయాపైసల స్టాంపు

1964 జూన్ 12 శుక్రవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ తదియ
తదియ : రా॥ 11.25
పునర్వసు : రా॥ 9.39
వర్జ్యం: ఉ॥ 7.10 నుంచి 8.42 వరకు
తె॥ 5.00 .. 6 28 ..

1964 జూన్ 13 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చవితి
చవితి : రా॥ 8.43
పుష్యమి : రా॥ 7.43
వర్జ్యం : లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కొరకరాని కొయ్య

లావోస్ సమస్య అగ్ర రాజ్యాలకు రానురాను కొరకరాని కొయ్యగా తయారవుతున్నది. బహుశా ఆగ్నేయాసియాలో ఇటీవల అనిశ్చిత వ్యవస్థ, గందరగోళం మరే ప్రాంతంలోను లేవేమో. అగ్రరాజ్యాలు తమలో తాము సమాధానానికి త్వరలో రావు. పక్షంలో పరిస్థితి మరింత విభ్రాంతంగా తయారయ్యే ప్రమాదం తప్పక పోవచ్చు.

తటస్థవర్గం నేపథ్యంలో అధీనంలో వుంటున్న జార్స్ మైదానాన్ని పాథెట్‌లావో సైన్యం ఇటీవల ఆక్రమించుకున్నదాని నుంచి లావోస్ సంక్షోభం తీవ్ర రూపం దరించింది. గడచిన ఇరవై రోజులు గా లావోస్ మైదానంలో గస్తీ చర్యలు అమెరికన్ విమానాలు నిర్వహించాయి. అమెరికన్ విమానాలు పాథెట్‌లావో సైన్యంపై బాంబులు వేశాయని ఆరోపణలు వచ్చాయి. అయితే ఇవి నిజమా కాదా అనేది నిర్ధారించడానికి ఆధారాలు లేవు. అమెరికా విమానాలు పాథెట్‌లావో సైన్యంపై బాంబులు వేశాయని ఆరోపించార

రేడియో

శనివారం, జూన్ 13
శక 1886 జ్యేష్ఠ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 సుప్రభాతం; 6-45 జేసీస్తుతి; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 ప్రసార విశేషాలు; 7-20 సంగీతఝరి, 7-30 వాద్య బృందం; 8-00 అం. వా; 8-15 ప్రాణాలి; 8-30 ఎస్. వి. పార్థసారథి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైదా. రిలే; 1-00 దిల్రుబా; 1-30 వార్తలు-వ్యాఖ్యలు; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 బొమ్మరిల్లు; 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 హైదా. రిలే; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 అంతర్జాతీయ సమాచారము: జి. లచ్చాల ప్రకటన; 7-45 హైదా. రిలే; 8-00 కల్పలతా-స్వరోత్తలుకోలాటములు; 8-30 ఢి. రిలే; 8-45 లలితసంగీతం; 8-55 ప్రస్తుత తాళం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 పల్లెపాట; 9-30 ఢి. రిలే; 11-00 అం. వా; 11-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-30 తెప్పంగుడి శ్రీనివాసయ్యర్; 7-45 ముజహిద్-అల్-అన్సారీ గేయాలు; 8-00 అం. వా; 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 బి. జివనేశ్వరి; 1-30 వాద్యచిత్రం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హైదా. వి. వలె; 2-10 ఉ. వా; 2-30 సమాప్తి.

6-00 స్థానికప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 సదనస్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 హిందీప్రసంగం; 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ); 7-30 చిత్రసీమ; 7-45 సైద్ వాట్‌మూన్ (నాటిక); 8-00 ఉర్దూ సంగీతం; 8-10 హైదా. వి. వలె; 8-40 పరాయణసంగీతం; 8-45 ఈమానుషధాను; 8-50 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 ఢి. రిలే; 11-00 అం. వా; 11-05 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

రేడియో

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హైదా.ఎ.వలె; 7-45 సమాప్తి.

41.02 మీ (6120 కిలోసై)
8-00 హైదా. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
మధ్యాహ్నం: 12-30 హైదా. ఎ. వలె; 2-00 వాతావరణ సూచన, తె. విజయలక్ష్మి; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైదా. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైదా. ఎ. వలె; 8-00 తె. విజయలక్ష్మి; 8-30 హైదా. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-25 విరామసంగీతం; 9-30 హైదా. ఎ. వలె; 11-05 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

అయ్యవారి రుచిపరం

కృష్ణాజిల్లా పైరలూరు తాలూకా అయ్యవారి రుచిపరం పంచాయితీకి ఈ క్రింది సభ్యులు ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు గుడిపాటి సీతారామయ్య (అధ్యక్షులు)నుండే సభ్యులెత్తివేయబడినారు), కరటి రాయుడు, శ్రీమతి నారగాని కొమ్మారి బాయమ్మ, శ్రీ మున్నలూరి సుబ్బారావు, శ్రీ పాపుపాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ పోలుపురెడ్డి సత్యం.



అవయవాలు అతికించటంలో వచ్చే సమస్యలు; వాటి పరిష్కార మార్గాలు

చెడిపోయిన అవయవాలను అటుపుపరో శరీరంలోని అవయవాలను తెచ్చి అతుకు పెట్టడానికి సంబంధించిన సమస్యలను గురించి శాస్త్రీయ పరిశోధన చేయవలసిన నేడు అత్యంత ప్రాముఖ్యత వహిస్తోంది. ఆ సమస్య ఏమిటి? వాటిని పరిష్కరించడంలో ఎదురయే చిక్కులేమిటి?

అవయవాలను అతుపపెట్టే శస్త్రచికిత్సలను ఎప్పుడు నేడు అవసరమైనా, అందులో సూత్రాలకు సంబంధించిన చిక్కులేమీలేవు. ఇలా స్పష్టంగా చెప్పాలంటే యోగ్యత హీనిన ఏ శస్త్ర చైస్యమైనా సరే, చనిపోయిన శరీరంనుండి రిసిప్రత్యేకంగా నిక్షేపం చేయబడిన అవయవాన్ని బ్రతికిపున్న మరో శరీరానికి తగిలించి "పట్టు" గలుపునకు శాస్త్రలను కలపడం, సరాసరి కలపడం, కండరాలను ఇమడకలను కలపడంలాంటి సన్నని రీతులలో చేస్తే ఆపరేషనులు అతుకు ఎక్కువ చేయవలసివస్తుంది. అంటే మొదటిదైన ఆ అవయవాన్ని అతుపపెట్టే పని విజయవంతం అయినట్టే కనిపిస్తుంది. ఉదాహరణకు ఒక చెయ్యిని అతుపపెట్టాడనుకోండి. మణికట్టు దగ్గర అటూ ఇటూ తంగడంలాంటి పని చేస్తుంది. కాని ఆ విజయం నిజమైన విజయం కాదు. అతుపపెట్టి కుట్టబడిన ఆ అవయవం రెండు మూడు వారాల తరువాత చనిపోతుంది. ఈ ఆపరేషను విజయవంతం కావడానికి ప్రధానమైన అడుంకం శరీర ధాతువుల స్వభావ విరుద్ధత. ఎంత సేర్చరిచిన శస్త్రవైద్యుడుకూడా దానికేమీ చేయలేడు.

ధాతువుల స్వభావ విరుద్ధతే ప్రధానమైన ఆటంకం

వారా శరీరాలు, ప్రత్యేకించి ఉన్నతాభివృద్ధిని చెందిన శరీరాలు, పరాయి జీవనిర్మాణాన్నుంచి ఆత్మరక్షణ చేసుకునే యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకునిపుంటాయి. అది వారా క్లిష్టమైన యంత్రాంగం. ప్రతి శరీరానికి దాని స్వంత హానికర్మకృత్తులుంటాయి. అవి నిర్మాణంలో ఇతర శరీరాలలోని వాటితో భేదిస్తాయి. పరాయి మాంసకృత్తులు యీ శరీరంలోకి ప్రవేశించగానే ఆ శరీరంలోని ధాతువులు రక్తమూ వాటిని విద్రవంగా ఎదుర్కొనే ద్రవాలను ఉత్పత్తి చేస్తాయి. ఆ ద్రవాలు చాలా చురుకుగా పనిచేస్తాయి. మరోలాగచెప్పాలంటే దాన్ని శాశ్వతంగా కలిసిపోయేటట్లు చేయడం అసాధ్యమయ్యేది. కాని అదే సమయంలో జంతువులపైన చేయబడిన ప్రయోగాలు ఆశాజనకమైన ఫలితాల నివ్వాయి. ఈ ప్రధాన సమస్య అధ్యయన భావిలోనే పరిష్కరింపబడుతుందనే ఆశ కనిపిస్తోంది.

ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని తొలగించడం

ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని తొలగించడానికి అతుకుపెట్టబడే చర్మాన్ని తయారు చేసుకుని పుండకమనేది ఒక మార్గం మాత్రమే. మరో మార్గం, పరాయి ధాతువుల పట్ల ఆ శరీరంలో వుండే వ్యతిరేక చర్యలను అణచివేసే ఇతర ప్రయత్నాలను చేయడం. ఈ ఆశయంతోనే కొన్ని లేబరేటరీలు వివిధ రకాల రసాయనిక మందులను, ఎక్స్‌రే చికిత్సలాంటి భౌతిక చికిత్సలను ఉపయోగిస్తున్నాయి.

శరీరమే క్రమంగా ఆ "పరాయి" ధాతువుకు అలవాటు పడేటట్లు చేయడానికి కూడా పరిశోధనలు జరుగుతున్నాయి. చెకోస్లొవేకియా శాస్త్రజ్ఞుడు మిలాన్‌హెనెక్ ఆ ప్రయోగాలను జరుపుతున్నాడు. ఒక జంతువు పిండ దశలో వుండగానే దానిలోకి మరో జంతువు యొక్క ధాతువును ప్రవేశపెట్టాడు. కొంత కాలానికి ఆ పిండం జంతువు అయిన తర్వాత దానికి ఆ రెండో జంతువు యొక్క అవయవం తెచ్చి అతుకు పెడితే చక్కగా అతుక్కుంది. ఆ పద్ధతినే ఉపయోగించి, సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తుకు చెందిన బ్రూనుబోలజీ అండ్ ఆర్థో పెడిక్స్ సంస్థలో పనిచేసే ప్రొఫెసర్ ఎ. జి. లాపచిన్‌స్కీ ఒక కుక్క యొక్క పెనుకకాళ్ళను తీసి మరో కుక్కకు విజయవంతంగా అతికాడు.

ఈ ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని జయించడమనేది ఆధునిక జీవశాస్త్ర ప్రధాన సమస్యం పరిష్కారంలో ముడిపడి వుంది. జీవశాస్త్ర నిపుణులు దానిపై పరిశోధనలు చేస్తున్నారు.

ఒక సూతనదశ ఆరంభం కాబోతుంది

ఆ అవరోధాన్ని తొలగించడంలోవిజయం సాధిస్తే మానవ శరీరాలకు కూడా అవయవాలను అతుపపెట్టవచ్చు. ఆ దశకు మనమిప్పుడు చాలా దగ్గరలోవున్నాం. ఒకసారి మూత్ర పిండాలను తీసి మరొక మనిషికి అతికించడంలో ఆ విజయం సాధించబడింది. ఇది జరిగి ఒక సంవత్సరంపైగా అయినా ఆ మూత్ర పిండాలు దాదాపు పనిచేస్తున్నాయి.

చెడిపోయిన గుండెకాయను బదులు మరొక గుండెకాయను తెచ్చి అతుకుపెట్టడ పనేది ఇప్పుడప్పుడే జరగకపోయినా సిద్ధాంతరీత్యా అది చాలా ఆసక్తికరమైన విషయం. దానిలో కొన్ని ఆశాజనకమైన ప్రయోగాలు జరిగాయి కూడా. ఉదాహరణకు సోవియట్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఎస్. వి. సివిట్సిన్ పల్లని రక్తంగల జంతువులపైన కుప్పలకు, తాబేళ్ళకు ఆ పని విజయవంతంగా చేశాడు.

ఆసక్తిదాయకమైన ప్రయోగాలు

ఉపసు నెత్తురుగల జంతువులలోకూడా ఆ పని చేయడానికి శస్త్రవైద్యులు కొంతవరకు తయారుపుతున్నారు. ఒక శరీరంలోని గుండెకాయను పనిచేయకుండా నిలిపివేసి, చాలా కాలం వరకూ దాని లోని "ప్రాణం" పోకుండా పుండేలాగ చేయగల్గిన ఆధునిక వైద్యపరికరాలు దొరకున్నాయి. శరీరంలో నుంచి తలకు వెళ్ళే రక్తప్రసారాన్ని ఆపివేసి కృత్రిమ రక్తప్రసార సాధనాల ద్వారా తలకు చేరే రక్తాన్ని సక్రమంగా శస్త్రచికిత్సలను ఇవ్వగలే చేస్తున్నారు. ఒక కుక్క గుండెకాయను దాని శరీరంనుంచి వేయడానికి కొంతసేపైన తరువాత తిరిగి ఆ గుండెకాయను కుక్క శరీరానికి తగిలించడం సాధ్యపడుతుంది. ఇలాంటి ప్రయోగాల ద్వారానే శస్త్రవైద్యులు భవిష్యత్తులో జరిగే శస్త్ర చికిత్సలకు కావలసిన వివరాలను తయారుచేస్తున్నారు.

పైనచెప్పిన ధాతు పొసగమికీ, శస్త్ర చికిత్సకు సంబంధించిన చిక్కులతోపాటు కేవలం శరీర శాస్త్రానికి సంబంధించిన సమస్యలుకూడా చాలా వున్నాయి. గుండెకాయను తీసి మరో శరీరానికి విజయవంతంగా తగిలించడంతోటే సరిపోదు, అది ఆ శరీరపు "జీవన క్రమంలో కలిసిపోయేటట్లు" చేయడం. అది దాని కర్తవ్యాలు నన్నిటినీ పూర్తిగా నిర్వహించేటట్లు చేయడం ముఖ్యం.

ఎన్ని చిక్కులున్నా అధ్యయన దారిలోనే, అవయవాలను అతుకుపెట్టే సమస్యలను జీవశాస్త్రము, వైద్యశాస్త్రము పరిష్కరిస్తాయి.

భారతదేశానికి అంకితమైన జీవితం

నెహ్రూపై "ఇజ్వెస్తియా" పత్రిక వ్యాసం

జవహర్‌లాల్ నెహ్రూ పరలోకానికి చేరారు. భారతదేశానికీ, భారత ప్రజల సేవకు అంకితమైన ఒక జీవితం అంతమైంది.

అది ఒక రెండుమూడు ఇళ్లు. వీధివైపు వట్టి గోడ. కిటికీలు కోణపువైపునకు వుండేవి. ఆలహాబాదులో జనసమ్మర్దమైన ఒక వీధిని, కలకత్తా నుంచి అమృతసర్‌కుపోయే రహదారికి-పక్క ఒక చిన్న సందులో పురాణఇల్లు. ఆ ఇంట్లోనే 1889 వ సంవత్సరం నవంబరు 14 వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జన్మించారు. ఆయన తండ్రి ఒక ప్రముఖ న్యాయవాది, రాజకీయవేత్త. నెహ్రూ తన బాల్యాన్ని మొదట ఆ ఇంట్లోనే, (అది ఒక ఆశోక వర్తకుని ఇంటిలో అద్దెకు తీసుకున్న భాగం) ఆ తరువాత ఆలహాబాద్ పరిసరాలలో తన తండ్రి నిర్మించిన ఇంట్లోను గడిపారు.

14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకూ ఆయన అలహాబాద్‌లోనే పెరిగారు. జీవితంలో తొలిపాఠాలను ఆయన అక్కడే నేర్చుకున్నారు. అన్ని హక్కులూ ఆపహరింపబడిన ప్రజలను, బ్రిటిష్ అధికారుల అహంకార పూరిత ప్రవర్తనను ఆయన చూశారు. అవన్నీ చూస్తే అనిపించేది స్వాతంత్ర్యం కోసం పోరాడే ఒక యోధుడవ అనే కోరిక ఆ బాలునిలో జనించింది. ఆ తరువాత ఉన్నత విద్యనభ్యసించడానికి నెహ్రూ బ్రిటనుకు వెళ్ళారు.

యువకుడుగా వున్నప్పుడు, మెట్టవాత్తైన తరువాతకూడా నెహ్రూ హృదయంలో అలహాబాద్ అలాగే నిలివివుంది. పాత్రమొదుకు ఆయన అలహాబాద్ నియోజకవర్గంలోనే నిలబడేవారు, తప్పనిసరిగా ఎన్నిక అయేవారు.

1912 లో బ్రిటనునుంచితిరిగివచ్చినతరువాత నెహ్రూ భారత జాతీయకాంగ్రెస్‌లో చేరి దాని కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనసాగారు. త్వరలోనే దాని నాయకులలో ఒకరయ్యారు బ్రిటిష్ పలసవాదులు నెహ్రూను చాలాసార్లు జైలులోపెట్టారు.

1929 లో నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. మహాత్మాగాంధీతోపాటు ఆయన భారతప్రజలను స్వాతంత్ర్య పోరాటానికి తయారుచేస్తున్నారు.

రెండో ప్రపంచయుద్ధం పలస విధానపు పునాదులను కదలించివేసింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదం, భారతదేశంలో తన పలస పరిపాలనను ఇంకెంత మాత్రం కొనసాగించలేకపోయింది. 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర భారతదేశపు మొదటి ప్రధానిగా నెహ్రూ ఢిల్లీ ఎర్రకోటపై జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

భారత ప్రభుత్వాధినేతగా నెహ్రూ తన హక్కుదేశంలో గొప్ప గౌరవాన్ని సంపాదించారు. అలాగే ప్రపంచమంతటా కూడా పలస విధానానికి వ్యతిరేకంగానూ, శాంతికోసమూ, శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికపై ప్రపంచ రాజ్యాలమధ్య శాంతియుత సహజీవనం కోసమూ,సోరాడేయోధుడుగా గుర్తింపబడ్డారు. భారతదేశం ఏ మిలిటరీ కూటమిలోను చేరకుండా తటస్థంగా వుండాలనే విధానాన్ని గట్టిగా బలపర్చినవారుగాను పేరు పొందారు.

సోవియట్‌యూనియన్ భారతదేశాలమధ్య సోదర సహకారాన్ని నెలకొల్పడానికీ, దాన్ని విజయవంతంగా అభివృద్ధిచేయటానికీ, జవహర్‌లాల్ నెహ్రూ చాలా కృషి చేశారు. ఈ సహకార ఫలితంగా పెలసిన ఫలితాలు ఉప్పు కర్మాగారాన్ని, సూరత్‌ఘడ్ వ్యవసాయ క్షేత్రాన్ని "నూతన దేవాలయాలు" అని ఆయన పేరుపెట్టారు. నెహ్రూ ప్రభుత్వం తన విదేశాల విధానంలో సోవియట్ యూనియన్ తీసుకున్న శాంతియుత దృక్పథాన్నిబట్టి బలపర్చింది. నెహ్రూ రాసిన 1927 లో సోవియట్ యూనియన్‌ను సందర్శించినప్పటి రాతలేళ్ళు ఉత్సాహభూయిష్ఠంగా ఛాయచేసారనని చెప్పుకున్నారు. ఆ తరువాత స్వతంత్ర భారత ప్రభుత్వాధినేతగా రెండుపార్టు-1955లో ఒకసారి, 1961 లో ఒకసారి. ఆయన సోవియట్ యూనియన్‌ను సందర్శించారు. కడపటి వరకూ ఆయన సోవియట్ యూనియన్‌కు మిత్రుడుగానే వున్నారు.

ఆయన మరణానికి భారత ప్రజలరోపాటు సోవియట్ ప్రజలు కూడ దుఃఖిలో పాలుపంచుకుంటారు.

తీరని నష్టం

ప్రఖ్యాత భారత రాజకీయ వేత్త, సోవియట్ యూనియన్‌కు గొప్ప మిత్రుడు అయిన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరణం సోవియట్ ప్రజలందరికీ తీరని నష్టం, భారతదేశ చరిత్రలో ఒక యుగమంతా, అంటే, పలసవిధానానికి వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యంకోసం, దేశ పునర్నిర్మాణ కోసం ఉత్తమ ప్రజాజీవితంకోసం జరిగిన పోరాటమంతా మహత్తరమైన నెహ్రూ పేరుతోను, విదేశంలోను ముడిపడివుంది: సహృదయంతో భారత దేశాన్ని సందర్శించిన బౌద్ధేతరైనా సరే భారత ప్రజాజీవితంలో వచ్చిన గొప్ప మార్పులను, అభివృద్ధిని సాధించాలనే కోరికను చూడగలరు.

గత పదేళ్ళలోను భారత దేశాన్ని నేను అనేక సందర్భాలలో సందర్శించాను. మన రెండు దేశాల ప్రజలమధ్య నున్న మైత్రి ప్రజాస్వీకరంలో ఇంకా ఎక్కువగా విస్తృతమవుతూన్నట్టు తెలుస్తున్నాను. ఆ మైత్రి భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్యనున్న పరస్పర అవగాహనమీద, విశ్వాసం మీద ఆధారపడి వుంది. ఆ మనత అంతా వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూకే దక్కుతుంది. భారత దేశానికి సోవియట్ యూనియన్ చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని ఆయన గుర్తించారు.

ఆసియా - ఆఫ్రికా సంప్రదాయాన్ని బలపర్చడంలో నెహ్రూ ప్రముఖ పాత్రను నిర్వహించారు. 1955 లో బ్రిస్లో జరిగిన ప్రథమ ఆసియా సంప్రదాయ మహోత్సవం వెళ్ళినప్పుడు నేనూ, నాతోపాటు ఆ మహా సభకు వచ్చిన ప్రతినిధులందరూ కూడా నెహ్రూను, శాంతికోసం, అంతర్జాతీయ మైత్రి కోసం పోరాడే ఒక గొప్ప యోధునిగా గుర్తించారు. ఆ మహాసభకు వచ్చిన ప్రతినిధులం అందరం ఆయన అభ్యర్థనిచ్చారు. చరిత్రలో ఎంతో నిరాడంబరంగాను, వివేకవంతంగాను మాట్లాడారు.

ఆ తరువాత ఢిల్లీలో జరిగిన ఆసియా రచయితల మహాసభ సమావేశాలుకూడా నెహ్రూ హాజరయ్యారు. ఆ రాజకీయవేత్తను ఎన్ని విషయాలలో అశక్తిపున్నలో అది చూసి ఆశ్చర్యపడనివారుండరు. ఆయన రాజనీతిజ్ఞుడు, తత్వశాస్త్రవేత్త, రచయిత. 1944 అహమ్మద్ నగర్ జైలులో నుండగా ఆయన రచించిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే ప్రఖ్యాత గ్రంథం మా సోవియట్ ప్రజలందరికీ సుపరిచితమే.

శాంతిని గట్టిగా బలపర్చిన వాడూ, గొప్ప హృదయం గలవాడూ అయిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితమంతా, రష్యదులలో సహకోట్లకొంది ప్రజలకు ప్రియతమమైనది. ఆయన మరణానికి భారత ప్రజలతోపాటు మేమంతా గాఢ సంతాపాన్ని పొందుతూ, ఆ మహనీయుని సంస్మరణార్థమై శిరస్సులు వంచుతున్నాము.

(నాటోస్తీ వార్తాసంస్థ.)

అనటోలి సఫ్రోనోవ్

సోవియట్ ఆసియా - ఆఫ్రికా సంప్రదాయకమిటీ ఉపాధ్యక్షులు

మనుకూస్కుల్లు తెలుపుతున్నారు. ఆ మైత్రి భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్యనున్న పరస్పర అవగాహన మీద, విశ్వాసం మీద ఆధారపడి వుంది. ఆ మనత అంతా వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూ కే దక్కుతుంది. భారత దేశానికి సోవియట్ యూనియన్ చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని ఆయన గుర్తించారు.

ఆసియా - ఆఫ్రికా సంప్రదాయ మిత్రులు అయిన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరణం సోవియట్ ప్రజలందరికీ తీరని నష్టం.

భారతదేశ చరిత్రలో ఒక యుగమంతా, అంటే, పలసవిధానానికి వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యంకోసం, దేశ పునర్నిర్మాణ కోసం ఉత్తమ ప్రజాజీవితంకోసం జరిగిన పోరాటమంతా మహత్తరమైన నెహ్రూ పేరుతోను, విదేశంలోను ముడిపడివుంది: సహృదయంతో భారత దేశాన్ని సందర్శించిన బౌద్ధేతరైనా సరే భారత ప్రజాజీవితంలో వచ్చిన గొప్ప మార్పులను, అభివృద్ధిని సాధించాలనే కోరికను చూడగలరు.

గత పదేళ్ళలోను భారత దేశాన్ని నేను అనేక సందర్భాలలో సందర్శించాను. మన రెండు దేశాల ప్రజలమధ్య నున్న మైత్రి ప్రజాస్వీకరంలో ఇంకా ఎక్కువగా విస్తృతమవుతూన్నట్టు తెలుస్తున్నాను. ఆ మైత్రి భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్యనున్న పరస్పర అవగాహన మీద, విశ్వాసం మీద ఆధారపడి వుంది. ఆ మనత అంతా వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూ కే దక్కుతుంది. భారత దేశానికి సోవియట్ యూనియన్ చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని ఆయన గుర్తించారు.

ఆసియా - ఆఫ్రికా సంప్రదాయాన్ని బలపర్చడంలో నెహ్రూ ప్రముఖ పాత్రను నిర్వహించారు. 1955 లో బ్రిస్లో జరిగిన ప్రథమ ఆసియా సంప్రదాయ మహోత్సవం వెళ్ళినప్పుడు నేనూ, నాతోపాటు ఆ మహా సభకు వచ్చిన ప్రతినిధులందరూ కూడా నెహ్రూను, శాంతికోసం, అంతర్జాతీయ మైత్రి కోసం పోరాడే ఒక గొప్ప యోధునిగా గుర్తించారు. ఆ మహాసభకు వచ్చిన ప్రతినిధులం అందరం ఆయన అభ్యర్థనిచ్చారు. చరిత్రలో ఎంతో నిరాడంబరంగాను, వివేకవంతంగాను మాట్లాడారు.

ఆ తరువాత ఢిల్లీలో జరిగిన ఆసియా రచయితల మహాసభ సమావేశాలుకూడా నెహ్రూ హాజరయ్యారు. ఆ రాజకీయవేత్తను ఎన్ని విషయాలలో అశక్తిపున్నలో అది చూసి ఆశ్చర్యపడనివారుండరు. ఆయన రాజనీతిజ్ఞుడు, తత్వశాస్త్రవేత్త, రచయిత. 1944 అహమ్మద్ నగర్ జైలులో నుండగా ఆయన రచించిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే ప్రఖ్యాత గ్రంథం మా సోవియట్ ప్రజలందరికీ సుపరిచితమే.

శాంతిని గట్టిగా బలపర్చిన వాడూ, గొప్ప హృదయం గలవాడూ అయిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితమంతా, రష్యదులలో సహకోట్లకొంది ప్రజలకు ప్రియతమమైనది. ఆయన మరణానికి భారత ప్రజలతోపాటు మేమంతా గాఢ సంతాపాన్ని పొందుతూ, ఆ మహనీయుని సంస్మరణార్థమై శిరస్సులు వంచుతున్నాము.

(నాటోస్తీ వార్తాసంస్థ.)

లేఖలు

పోటీపార్టీవారి అసత్యాలు

అయ్యా!

డాంగే గ్రూపును నిరాకరిస్తూ బొంబాయి వర్కర్లు నిర్ణయం అని రేడియో 16-5-64 జనశక్తి ప్రచురించినవార్త వడి పి వర్కర్లలోని తెలుగు కామ్రేడ్స్ అంతా ఆశ్చర్యపడ్డారు. అసలు విషయం మేమిటంటే, రేడియో 2-5-64 రోజున జనశక్తి హాలులో జరిగిన వర్కర్ జనరల్ బాడీ సమావేశమును సిటీకౌన్సిల్ కార్యదర్శి శ్రీ ప్రభాకర్ వైద్య, బ్రాంచి కమిటీ సభ్యులతో సంప్రదించిన మీద దత్తనే యే ర్పాటు చేశారు. కాని బ్రాంచి కమిటీకి తెలియకుండా జనరల్‌బాడీ యేర్పాటు చేసినట్టు ఆరోపించారు. ఇది పూర్తిగా అసత్యం. సమావేశం జరుగుతుందని తెలియగానే విద్యార్థులు అంతకు ముందే సిటీకౌన్సిల్‌కే సస్పెండ్ చేయబడిన ఎస్. వై. కోల్హాట్కర్, శ్రీమతి అహల్యా రంగ్నేకర్, మీనన్ గారలతో గూడు పుఠాణీజరిపి, వర్కర్ బ్రాంచితో సంబంధము లేనివాళ్ళను వర్కర్ సభ్యులే అని సమావేశానికి ముందుగా హాలులో ప్రవేశపెట్టారు. ప్రభాకర్ వైద్య సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడడం మొదలుపెట్టగానే విద్యార్థులు అల్లరి మూకలలో నాలా గందరగోళంచేసి సమావేశం జరగకుండా చేశారు. అల్లరిచేయకపోతే మెజారిటీలో జాతీయసమితి తీర్మానం నెగ్గుతుందని వర్కర్లు అసలు మొగమెత్తకొని తెరుగుకుండా అవుతుందని వీరిభయం. పోతే అట్టి సమావేశంలో పాల్గొన్న తెలుగు కామ్రేడ్స్‌లో అధికభాగం మనవే బలపరచినట్టుగా చెప్పుకున్నారు. అంత మెజార్టీయే ఉంటే, మొన్న శ్రీ సుందరయ్యగారు బొంబాయికి వచ్చినప్పుడు అధిక మెజార్టీగల వర్కర్లలో మీటింగు పెట్టకుండా, వాళ్ల అనుమతితో ముగ్గురు పార్టీ సభ్యులుగల కామాటిపురంలోని భావనాదాస్‌లో మీటింగు పెట్టారేమిటి? వాస్తవానికి వర్కర్లలోనున్న తెలుగు కామ్రేడ్స్‌లో, 'యిద్దరో ముగ్గురో తప్ప మొత్తం పార్టీ తెలుగు కామ్రేడ్సంతా జాతీయ సమితి నాయకత్వాన్నే బలపరుస్తున్నారు.

ఇట్లు,
మిట్టపల్లి చంద్రయ్య
వర్కర్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు.

కాగజ్‌నగర్‌లో తిండిగింజల రవాణా

అయ్యా,

సిరిపూర్‌తాలూకా కాగజ్‌నగర్ కంపెనీలో పనిచేసే కార్మికులు కాక దాదాపు 13,000 ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రజల కొరకై ప్రభుత్వపు చౌకడిపోలు ఈనెల 4 వ తేదీ నుండి 4 దుకాణములు పనిచేస్తున్నాయి. రూపాయకు 2 కిలోల బియ్యం చొప్పున, రూపాయకు 3 కిలోల గోధుమలు, జొన్నలు చొప్పున ఇవ్వవలెనని పైనుంచి ఆర్డరు కలదు. కాని ఇప్పుడు డిపోదారులుమాత్రం రూపాయకు 2 కిలోలబియ్యం, రూపాయకు 2 కిలోల గోధుమలు, జొన్నలు చొప్పున మాత్రమే ఇచ్చుచున్నారు. అరికూడా మిట్టమధ్యాహ్నం అనగా 12 గంటలనుండి 3-30 గంటలవరకే తెచ్చి ఆపుచేయుచున్నారు.

అంతేకాక తేది 6-6-64 శనివారం రోజున ఆ మాత్రం సదుపాయంకూడా లేకుండా పటుబడాని కొక్కంటికి ఒక రూపాయకు ఒక కిలో గోధుమలు, ఒక కిలో బియ్యం మాత్రం ఇచ్చుచున్నారు. అది కూడా తెల్సినవారికే, కాని పై అధికారులు పై విషయాలు వివరించి తగిన దర్యాప్తు తీసుకొని అధికముగా చౌక బియ్యపు డిపోలు తెరచి పేద ప్రజలను తిండి గింజల కటకటలేకుండా చూడగలరని మా ప్రార్థన.

ఇట్లు,
యం. తిరుపతిరావు

కనేకల్లు పంచాయతీ ఎన్నికల్లో అవకతవకలు

అయ్యా,

అనంతపురంజిల్లా రాయదుర్గం తాలూకా కనేకలు గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులైన శ్రీ లక్ష్మా చిన్నపరెడ్డిగారు జోక్యము కల్పించుకొని ఎన్నో అక్రమాలను జరిపినారు. మండల కాంగ్రెసు ప్రెసిడెంటుపై పోటీచేసిన అభ్యర్థి నామినేషన్‌లో ప్రతిపాదకుని తండ్రిపేరు తప్పుగా వున్నదని అబ్జక్షన్ తెచ్చినారు. అసలు ప్రతిపాదకుడే తన తండ్రి పేరు పొరపాటుగా వున్నదని ఆపేసరుకు తెలిపినాడు. దానికి ఆపేసరు ఒప్పుకొన్నాడు. కాని భోజనానంతరం నామినేషన్‌ను రోసివేశారు. పెందనే భర్యదారం ఆర్. డి. ఓకు అపీలుచేసి గెలిచినారు. తరువాత కూడ మిగిలిన అభ్యర్థులను తమ అనుచరులే వత్తిడి చేయించినారు. ఎన్నికలలో గ్రామ ముఖులను తన అనుచరులచే వీధి వీధి తిరిగి ప్రచారము చేసినారు. ఎన్నికల రోజున (21-5-64, జనన సభ్యులు, గ్రామ ముఖులు, కరణములూ మొదలైనవారు పోలింగ్ స్టేషన్ దగ్గర వచ్చి కూర్చున్నారు. వారి అనుచరులు దట్టవ్యతిరేకముగా ప్రచారం చేసినారు. పోలింగులను రిపోర్టు చేసినా కూడా ఏమి చర్యలేదులేదు. 10 ప నిమోజకవర్గం బూత్‌లో ఇద్దరు శ్రీలను బూత్‌లోపల కూర్చోపెట్టినారు. వారు వచ్చిన వోటర్సుదగ్గర బ్యాలెట్ పేపర్లు యిస్తుండగా వారే స్వయముగా అధికార అభ్యర్థి గుర్తుకు గుర్తుపేసి మడచి ఓటరుచేతికి యిచ్చి బ్యాలట్ పెట్టెలలో వేయించినారు. ఇది గాక, అక్కడ సీలు కూడా లేదు. సీలులేనందున ఒక ఓటరు బ్యాలట్ పేపరుమీద బొటనవేలుగుర్తుపు తొట్టిన వేసినాడు, ఆ ఓటరు బయటకురాగానే బొటన వ్రేలుకు సిరాచూచి ఏమంట వట్టుకొని అవగగా అక్కడ సీలు లేదు అని ఆ ఓటరు చెప్పినాడు. వెంటనే ఆపేసరు, ఏజంటు బూతులోకి పోయినూడుగా అక్కడసీలులేదు. ఆ సీల్సులోపల కూర్చున్న ఇద్దరు స్త్రీలవద్ద వున్నవి. అప్పుడే ఎన్నికల అధికారికి ఈ ఎన్నిక చాల అవకతవకలతో జరిగినదని పోలింగునిలిపివేయవలెనని వ్రాతమూలకముగా అర్జీయిచ్చినారు. కాని ఆ అర్జీని

మూలకు నూతనపాలకులుగా ఎన్నుకోబడిన పంచాయతీదార్లు

విజయవాడ, జూన్ 9

విజయవాడ తాలూకా గొల్లపూడిపంచాయతీ ఎన్నికలు ఈ నెల 4 వ ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కాని పోటీలు తీవ్రంగానే జరిగాయి.

ప్రస్తుతంవున్న ప్రెసిడెంటు శ్రీకృష్ణమూర్తిని ఓడించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ గ్రామ కమ్యూనిస్టు బాల సహాయంతో 11 సీట్లల్లోను, 8 సీట్లు సంపాదించి శ్రీ కృష్ణమూర్తి విజయం సాధించారు.

అధ్యక్షులుగా శ్రీ బొమ్మసాని కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, ఎన్నికయినారు. మిగిలిన సభ్యులు శ్రీయుతులు పోట్ల శివరామయ్య, యడవల్లి యేసుదాసు, ఆదిమిద్దు వెంకటావలం, బండెల చినవెంకయ్య, మిరియాల పాపయ్య, శ్రీమతి పువ్వు లలితాంబ, శ్రీ వడ్లమూడి సీతారామస్వామి, శ్రీ వల్లూరు వెంకటేశ్వరరావు, శ్రీమతి వడ్లమూడి అలివేలుమంగమ్మ.

తాడేపల్లి

తాడేపల్లి గ్రామ మేజరు పంచాయతీ గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెసు పరిపాలనలో నున్న పంచాయతీలో ప్రస్తుతం కమ్యూనిస్టులు గెలుపొందారు. మంగళగిరి సమితి అధ్యక్షులవారు, ఇప్పటికి రెండు దఫాలుగా తాడేపల్లి పంచాయతీ ప్రెసిడెంటుగానూ ఉన్న శ్రీ ఆకుల దర్శలింగేశ్వరరావుగారు ప్రెసిడెంటు ఎన్నికలలో ఓడిపోయారు. శ్రీ మేకా అమరారెడ్డి (కమ్యూ) అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. కనకయ్య ఎన్నికైనారు.

మేదరమెట్ల

ఒంగోలు తాలూకా మేదరమెట్ల పంచాయతీకి శ్రీ మన్నె సీతారామయ్య అధ్యక్షులుగానూ శ్రీ పోకూరి రాములు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయుతులు శింగంనేని వెంకటేశ్వర్లు, కర్నాటి రామకృష్ణయ్య, వోగూరి సుబ్బయ్య, యిూదర పిన్నయ్య, యర్రం వెంకట్రామిరెడ్డి, పసన్న వెంకటప్పయ్య, గోలి వెంకట సుబ్బయ్య దాసు వరపు బంగారు, సూతలపాటి కోటమ్మగార్లను సభ్యులుగానూ ఎన్నుకున్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డతాలూకాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన విజయాలు లభించాయి. ఓటులంపల్లి, ఆలమూరు, దాచేపల్లె గ్రామాల ఎన్నికల్లో తీవ్రమైన పోటీ జరిగింది. 1959 లో ఆలమూరు, దాచేపల్లెగ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ ఓడిపోయింది. ఓటులంవల్లలో పార్టీకి దాపురించిన తాలూకా పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డిగారి తోడుతో పోటీ చెయ్యాల్సివచ్చింది. ఓటులం గ్రామ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పల్లె పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయినారు. మొత్తం 9 సీట్లలో ఏడు సీట్లు వారితో కలిసి పార్టీకున్న మిత్రులకు లభించాయి. ఆలమూరులో తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ నెట్టి నరసింహులుగారు వెంకటాపురం నుండి ఎన్నికైనారు. మొత్తం 9 సీట్లలో నిలుచు శ్రీ నెట్టి నరసింహులుగారికి అనుకూలంగా నెగ్గినవి నవి.

కోపల్లి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో ఒకరైన శ్రీ కకెపు నాగన్నగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. 6 సీట్లు కమ్యూనిస్టుపార్టీ, దాని మిత్రులకు లభించాయి.

చిన్నవంగలి గ్రామంలో పార్టీ సభ్యులు శ్రీ బొగ్గుల బాలనాగిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆళ్లగడ్డపట్టణంలో జరిగిన ఎన్నికల్లో నిటి ఇన్స్పెక్టరు అభ్యర్థి శ్రీ యస్. వీ. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. పౌర సంఘానికి 9 సీట్లు: యిరవులకు 4 సీట్లు వచ్చినవి. అవతలిగ్రూపుకు నాయకత్వం వహించిన శ్రీ సోముల చిన్న సుబ్బారెడ్డిగారు కూడ ఓడిపోయినారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులలో ఒకరైన శ్రీ టి. బాల సుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఎర్రగుంట్ల గ్రామంలో 1956 లో ప్రెసిడెంటుగా పుండి 1959 లో ఓడిపోయిన శ్రీ గురురెడ్డి 1959 ఎన్నికల్లో గెలిచిన శ్రీ సుబ్బారెడ్డిగార్లు పోరుగా ఎన్నికల్లోపాల్గొన్నారు. వీరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచిన శ్రీ గొట్టాపు కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. సుబ్బారెడ్డి, గురెడ్డిగార్లగ్రూపుకు మొత్తం 9సీట్లలో 3సీట్లు మాత్రమేలభించాయి.

యాళూరు గ్రామంలో గ్రామంలోని పెత్తందారి వర్గం సామాన్య ప్రజలకు పంచాయతీలో స్థానం లేకుండా చెయ్యాలనుకున్న ప్రయత్నం అరికట్టబడింది. ఇద్దరు హరిజనులు పోటీలేకుండా ఎన్నికయినారు. రెండు సీట్లు మినహా మిగతా అన్ని సీట్లలో పెత్తందార్లప్రతినిధులు ఓడిపోయారు. గ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ మార్కు సంజీవరాయుడు శ్రీ పట్టె దుంజుల సుబ్బరాయుడు పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. పార్టీతో కలిసి పెత్తందార్లను వ్యతిరేకించిన శ్రీ కందుకూరి సుబ్బరాయుడు, శ్రీ శివ నాగిరెడ్డిగార్లు కూడా పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. శ్రీ తులసిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. (వి. వి.)

తెనెపల్లి

తూర్పుగోదావరిజిల్లా తెనెపల్లి పంచాయతీ గత 4 సంవత్సరాలు పోటీలేకుండా ఎన్నికయి పరిపాలనలో నున్న పంచాయతీలో ప్రస్తుతం కమ్యూనిస్టులు గెలుపొందారు. మంగళగిరి సమితి అధ్యక్షులు, ఇప్పటికి రెండు దఫాలుగా తాడేపల్లి పంచాయతీ ప్రెసిడెంటుగానూ ఉన్న శ్రీ ఆకుల దర్శలింగేశ్వరరావుగారు ప్రెసిడెంటు ఎన్నికలలో ఓడిపోయారు. శ్రీ మేకా అమరారెడ్డి (కమ్యూ) అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. కనకయ్య ఎన్నికైనారు.

మేదరమెట్ల

ఒంగోలు తాలూకా మేదరమెట్ల పంచాయతీకి శ్రీ మన్నె సీతారామయ్య అధ్యక్షులుగానూ శ్రీ పోకూరి రాములు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయుతులు శింగంనేని వెంకటేశ్వర్లు, కర్నాటి రామకృష్ణయ్య, వోగూరి సుబ్బయ్య, యిూదర పిన్నయ్య, యర్రం వెంకట్రామిరెడ్డి, పసన్న వెంకటప్పయ్య, గోలి వెంకట సుబ్బయ్య దాసు వరపు బంగారు, సూతలపాటి కోటమ్మగార్లను సభ్యులుగానూ ఎన్నుకున్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డతాలూకాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన విజయాలు లభించాయి. ఓటులంపల్లె, ఆలమూరు, దాచేపల్లె గ్రామాల ఎన్నికల్లో తీవ్రమైన పోటీ జరిగింది. 1959 లో ఆలమూరు, దాచేపల్లెగ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ ఓడిపోయింది. ఓటులంవల్లలో పార్టీకి దాపురించిన తాలూకా పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డిగారి తోడుతో పోటీ చెయ్యాల్సివచ్చింది. ఓటులం గ్రామ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పల్లె పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయినారు. మొత్తం 9 సీట్లలో ఏడు సీట్లు వారితో కలిసి పార్టీకున్న మిత్రులకు లభించాయి. ఆలమూరులో తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ నెట్టి నరసింహులుగారు వెంకటాపురం నుండి ఎన్నికైనారు. మొత్తం 9 సీట్లలో నిలుచు శ్రీ నెట్టి నరసింహులుగారికి అనుకూలంగా నెగ్గినవి నవి.

కోపల్లి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో ఒకరైన శ్రీ కకెపు నాగన్నగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. 6 సీట్లు కమ్యూనిస్టుపార్టీ, దాని మిత్రులకు లభించాయి.

చిన్నవంగలి గ్రామంలో పార్టీ సభ్యులు శ్రీ బొగ్గుల బాలనాగిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆళ్లగడ్డపట్టణంలో జరిగిన ఎన్నికల్లో నిటి ఇన్స్పెక్టరు అభ్యర్థి శ్రీ యస్. వీ. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. పౌర సంఘానికి 9 సీట్లు: యిరవులకు 4 సీట్లు వచ్చినవి. అవతలిగ్రూపుకు నాయకత్వం వహించిన శ్రీ సోముల చిన్న సుబ్బారెడ్డిగారు కూడ ఓడిపోయినారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులలో ఒకరైన శ్రీ టి. బాల సుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఎర్రగుంట్ల గ్రామంలో 1956 లో ప్రెసిడెంటుగా పుండి 1959 లో ఓడిపోయిన శ్రీ గురురెడ్డి 1959 ఎన్నికల్లో గెలిచిన శ్రీ సుబ్బారెడ్డిగార్లు పోరుగా ఎన్నికల్లోపాల్గొన్నారు. వీరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచిన శ్రీ గొట్టాపు కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. సుబ్బారెడ్డి, గురెడ్డిగార్లగ్రూపుకు మొత్తం 9సీట్లలో 3సీట్లు మాత్రమేలభించాయి.

యాళూరు గ్రామంలో గ్రామంలోని పెత్తందారి వర్గం సామాన్య ప్రజలకు పంచాయతీలో స్థానం లేకుండా చెయ్యాలనుకున్న ప్రయత్నం అరికట్టబడింది. ఇద్దరు హరిజనులు పోటీలేకుండా ఎన్నికయినారు. రెండు సీట్లు మినహా మిగతా అన్ని సీట్లలో పెత్తందార్లప్రతినిధులు ఓడిపోయారు. గ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ మార్కు సంజీవరాయుడు శ్రీ పట్టె దుంజుల సుబ్బరాయుడు పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. పార్టీతో కలిసి పెత్తందార్లను వ్యతిరేకించిన శ్రీ కందుకూరి సుబ్బరాయుడు, శ్రీ శివ నాగిరెడ్డిగార్లు కూడా పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. శ్రీ తులసిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. (వి. వి.)

తెనెపల్లి

తూర్పుగోదావరిజిల్లా తెనెపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికైనవారు శ్రీయుతులు చింతా కుమారస్వామి (అధ్యక్షులు), కోలా రాజన్న (ఉపాధ్యక్షులు). చిలుపూరి సూరపరాజు, ఉండుర్తి పల్లయ్య, గుమ్మిడి కోటేశ్వరరావు (బ్లాక్ కమ్యూనిస్టుకమిటీ సభ్యుడు), అయ్యగారి సూర్యనారాయణప్రభృత్యాదులు, సానబోయిన చిట్టెయ్య, కట్టుల రాములు, ఉండుర్తి మహాలక్ష్మి, చింతాసత్యం, చొల్లంగి కాంతమ్మగారు.

పుల్లేటికుర్రు

పుల్లేటికుర్రు మేజరు పంచాయతీకి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు. శ్రీ యుతులు నీతిపూడి వెంకటరెడ్డి, కిష్టా శేషయ్య; కొప్పిశెట్టి నాగభూషణం, కష్టుల వీరన్న, హరే మున లయ్య, వక్కలంక కైలాసనాథశర్మ, అంచే వెంకన్న, బల్లే సుబ్రమణ్యం. (ట్రాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు). దునమరల శ్రీరామమూర్తి, రంగేటి వల్లంరాజు అనే మునలయ్య, కోట మంగన్న, శ్రీమతులు కోర్ల దుర్గిజీబాయి, కట్టా వెంకమ్మగార్లు, శ్రీ యుతులు సీతిపూడి వెంకటరెడ్డి, శిష్టా శేషాయిగార్లు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు.

రాజులపాలెం

రాజులపాలెం పంచాయతికి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. శ్రీ ఉయ్యూరి సూర్యనారాయణరాజుగారే తిరిగి అధ్యక్షులయ్యారు.

వాసపల్లి

